జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం | 18 | జనవరి | 2025 ◆ పేజీలు : 8



## గ్రామసభలను ఓపికతో, పకడ్బందీగా నిర్వహించాలి

--ప్రజలు అందుబాటులో ఉన్నప్పుడే సభలు నిర్వహించాలి

--అనర్హులు ఉన్నట్లయితే గుర్తించాలి


--రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకై నిర్వహించనున్న గ్రామసభలను ఓపికతో, పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనితా రామచంద్రన్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ

మిగతా 2లో...



# చేనేతకు... పునర్జీవం..

2లో..

**కార్మికుల సంక్షేమానికి మూడు పథకాలు**

**నిధులు కేటాయించిన ప్రభుత్వం**

**కొనసాగనున్న సంక్షేమ పథకాలు**

**జిల్లాలో 4700 మంది కార్మికులు**

◆ నల్లగొండ ప్రతినిధి, ప్రజాజ్యోతి

చేనేతకు రాష్ట్ర ప్రభుత్వం పునర్జీవం ఇచ్చింది. రోజు రోజుకు కనుమరుగవుతున్న చేనేత రంగం అభివృద్ధికి పెద్దపీట వేసింది. చేనేత పరిశ్రమతోపాటు కార్మిక సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నేతన్న పొదుపు, నేత భద్రత కోసం నేతన్న బీమా, నేతన్న భరోసా పథకాల అమలుకు నల్గొండ జిల్లాకు రూ.168 కోట్లు కేటాయించింది. దీంతో చేనేత పరిశ్రమతోపాటు చేనేత కార్మికులకు మేలు జరగనుంది. నేతను నమ్ముకుని జీవనం సాగిస్తున్న కార్మికులకు లబ్ది చేకూరుతుంది. దీంతో వస్త్ర ఉత్పత్తి పెరిగి పరిశ్రమ అభివృద్ధి దిశగా పయనిస్తుందని పలువురు చేనేత కార్మికులు పేర్కొంటున్నారు.



## సూర్యాపేట జిల్లా పోలీసు సీజ్ చేసిన 483 కేజీల గంజాయి బూడిద చేశాం

- జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో ప్రభుత్వ, కోర్టు ఉత్తర్వుల ప్రకారం నిర్వీర్యం
- పర్యావరణ రక్షణ, ప్రజా ఆరోగ్యానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నాం.
- నాగర్జున సిమెంట్ ఫ్యాక్టరీ నందు గల కిల్లన్ అనే అత్యాధునిక సాధనంతో బూడిద చేశాం.

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్





2లో...

## సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

అర్హత ఉన్న పేర్లను అక్కడికక్కడే నిర్ధారించాలి

నల్గొండ జిల్లా స్పెషల్ ఆఫీసర్ అనిత రామచంద్రన్

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:



కొత్త రేషన్ కార్డుల జారీకి నిర్వహిస్తున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, నల్గొండ జిల్లా స్పెషల్ ఆఫీసర్ అనిత రామచంద్రన్ అన్నారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వేను తనిఖీ చేశారు. సర్వే బృందం చేస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలిస్తూ రేషన్ కార్డులకై వచ్చిన దరఖాస్తులను, జాబితాను పరిశీలించి అర్హులను మాత్రమే రేషన్ కార్డులకు ఎంపిక చేయాలని అన్నారు. అర్హత ఉన్న పేర్లను అక్కడికక్కడే నిర్ధారించాలని ఆమె సూచించారు. రేషన్ కార్డుల సర్వే సందర్భంగా పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధారించాలని చెప్పారు. అనంతరం ఆమె అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ఇస్తున్న పౌష్టికాహారం, గుడ్లు , ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక అంగన్వాడి కేంద్రం రిజిస్టర్లు అన్నింటిని తనిఖీ చేసి

మిగతా 2లో...

## నల్గొండ జిల్లాను మాదక ద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దాలి

అందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలి

అమ్మేవారిని, వినియోగించే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి

అన్ని పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

నెల 21న జిల్లా విద్యాశాఖ అధికారి, ఆర్సీవోలతో సమావేశం

సమావేశానికి పూర్తి కార్యాచరణతో హాజరుకావాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



2లో...

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కు మాదిగ ఉద్యోగులు ఘన సన్మానం

*నడిగూడెం, జనవరి 17, ప్రజా జ్యోతి:*



కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన వేపూరి తిరుపమ్మ సుధీర్ లను కోదాడ డివిజన్ మాదిగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఎంఈఎఫ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ పాత కోట్ల ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డా.కత్తి వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి ఏపూరి తిరపమ్మ సుధీర్ ఎన్నికవ్వడం మనందరికీ ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. పార్టీలో నిజాయితీగా అంకితభావంతో కష్టపడి పనిచేసి ఈ స్థాయికి చేరుకున్నందుకు అభినందించారు. అదే విధంగా భారత రాజ్యాంగం ద్వారానే మనకి ఇది సాధ్యమైందని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పులి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏపూరి పర్వతాలు పిడమర్తి సైదులు, డివిజన్ ప్రధాన కార్యదర్శి మాదాసు బాబు, ఉపాధ్యక్షులు కనకం అక్షపతి, కోశాధికారి గంధం బుచ్చారావు, నందిగామ ఈశ్వర్, శ్రీమతి రాజేశ్వరి వెంపటి వీరయ్య గంటేపంగు రాములు, గంటేపంగు నాగరాజు, బొడ్డు కుటుంబరావు మొలుగూరి గోపి, తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల కు సిద్ధం కావాలి

### మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్

*నడిగూడెం, జనవరి 17, ప్రజా జ్యోతి:*



కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్. మండల కేంద్రంలో గల కొల్లు కోటయ్య ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం జరిగిన మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కోదాడ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై కార్యకర్తలకి దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికీ ఆరు గ్యారంటీల హామీలతో అధికారంలోకొచ్చి ఒక పథకం కూడా కొలిక్కి రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ నాయకుల పై అక్రమ కేసులు బనాయిస్తుందని కేసులకు భయపడేది లేదని అన్నారు. రైతును రాజు చేసిన కేసీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ అరకొరగా చేసి, కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకము కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేకపోతుందన్నారు. ఆచరణ అమలు కానీ హామీలతో అధికారం లోకి వచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారు. కమిటీలతో కాలయాపన చేస్తున్నది అని దుయబట్టారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కార్యకర్తలు నాయకులు అందరు సమిష్టిగా పనిచేసి నడిగూడెం మండలంలో ఎక్కువ గ్రామపంచాయతీలు లలో బిఆర్ఎస్ జెండాను ఎగరేయాలి అన్నారు. కష్టపడ్డ కార్యకర్తకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ సమితి కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉద్యమకారులు అనంతల మహేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మారుతి ఉపేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు దున్న రవి, గ్రామ శాఖ అధ్యక్షులు. బోనగిరి ఉపేందర్, పోలపల్లి వెంకటేశ్వర్లు, గార్లపాటి సురేందర్ రెడ్డి, యలగొండ నాగేశ్వర్రావు, నిలకంఠ వెంకటేశ్వర్లు, నాగేందర్, కాసాని ఉపేందర్, బోల్లేపల్లి వెంకన్న బడేటి శీను, మాజీ సర్పంచులు దున్న సుధాకర్, దొడ్డ నరసింహారావు, బృందావనపురం మాజీ ఎంపీటీసీ గోలి సునీత, మండల సీనియర్ నాయకులు బొల్లం శ్రీనివాస్. కలకొండ పిచ్చయ్య, రామకృష్ణ, నాగిరెడ్డి, కూరాకుల కృష్ణమూర్తి, మేకల గంగరాజు, దున్న ప్రవీణ్, ఎస్కే రఫీ, నల్లమదా నారాయణరావు, కొల్లు పాపారావు. పోటు ప్రసాద్, ఎస్కే జలీల్, మండల యూత్ నాయకులు మేకల వీరబాబు, కన్నెబోయిన మురళీకృష్ణ, బడుగుల వెంకటేష్. కన్నెబోయిన మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటది

### –బాధిత కుటుంబానికి 2 లక్షల పార్టీ బీమా చెక్కు పంపిణీ

### –బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి

*హుజూర్‌నగర్ జనవరి 17 (ప్రజా జ్యోతి)*



బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని మద్దూర్ నగర్ కు చెందిన జడ నాగయ్య ఇటీవల ప్రమాదవశాస్తూ మరణించాడు. శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, హుజూర్ నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి జడ నాగయ్య కుటుంబీకులని ఓదార్చి, నాగయ్య భార్య రమాదేవి కుమారునికి 2 లక్షల రూపాయల బీమా చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ అనుకోని ప్రమాదం జరిగితే వారి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, ఇట్టి 2 లక్షల రూపాయల నగదు వారి కుటుంబ ఆర్థిక అవసరాలకు కొంతమేరకు ఉపయోగపడుతుందని భావించి పార్టీ వారికి అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ మాజీ జడ్పిటిసి కొప్పల సైదిరెడ్డి హుజూర్నగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్, సీనియర్ నాయకులు నగేష్ రాథోడ్, భూక్య చంద్రమౌళి, హుజూర్నగర్ మండల యూత్ అధ్యక్షులు వీరమల్ల సుందరయ్య, పల్లె నాగిరెడ్డి, సారెడ్డి భాస్కర్ రెడ్డి, రెక్కల శంబిరెడ్డి, సాముల బ్రహ్మారెడ్డి, పరుశురాం, మల్లేపల్లి నరసింహారావు, భాను ప్రకాష్, బ్రహ్మ రెడ్డి, బోనాల లక్ష్మారెడ్డి, జడ కృష్ణ, నాగేశ్వరరావు, రెడపంగు నాగేష్, జడ పెద వెంకన్న, సోమగాని మట్టయ్య, తోట బిక్షం మరియు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వంకమామిడిలో భక్తి శ్రద్ధలతో శివమాలధారణ

### సుర్వి సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో శివదీక్షలు ప్రారంభం

*భూదాన్ పోచంపల్లి, జనవరి 17 (ప్రజాజ్యోతి)*



మండలంలోని వంకమామిడి గ్రామంలో శుక్రవారం రోజున సుర్వి సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో శివదీక్షలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా భ్రమరాంబిక ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శివస్వాములు శివమాలధారణ ధరించడం జరిగింది. జనవరి 17 నుండి 26 ఫిబ్రవరి మహాశివరాత్రి వరకు మండల శివ దీక్షలు కొనసాగుతాయి అన్నారు. శివ స్వాములు మాలదరించిన వారిలో సుర్వి శివ గౌడ్ పాలెం దుర్గ ప్రసాద్ ఉడుతల చింటూ ఇరుకు శివ వంగాల ధనుంజయ మచ్చ శంకర్ గుండెబోయిన శీను సత్యనారాయణ బాల్ చారి మురళి మహేష్ దాదాపు 65 మంది స్వాములు ఉన్నారు.

# మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే మందుల



*తుంగతుర్తి, జనవరి 17, (ప్రజా జ్యోతి);*

తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన భవన కార్మికుడు తడకమల్ల సుధాకర్ శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మందుల సామెల్ సుధాకర్ మృతదేహానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ అధ్యక్షుడు కాసర్ల గణేష్, గంగరాజు యాదవ్, బొంకూరి రంజిత్, తడకమల్ల రమేష్, జలంధర్, సుమన్, నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక




*హుజూర్‌నగర్ జనవరి 17 (ప్రజా జ్యోతి)*

తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎన్నికల అధికారి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా మన్నెం సీతారామరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.రామ్మోహనచారి, కోశాధికారిగా డి.రవి, ఉపాధ్యక్షులుగా యం.సునీత, బి.హుస్సేన్, ఎస్. వెంకటేశ్వరరావు జాయింట్ సెక్రటరీ గా డి. సరళ, కార్తీక్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా క్రాంతి కుమార్, నరేష్, సైదిరెడ్డి నియమితులైనట్లు తెలిపారు అనంతరం పలు తీర్మానాలను ఆమోదించారు 1. పాఠశాలలో స్పోర్ట్స్ గ్రాండ్ మంజూరి గురించి 2. మిగిలిపోయిన వ్యాయామ ఉపాధ్యాయుల అప్రిడేషన్ గురించి 3. వ్యాయామ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం గురించి తదితర విషయాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా క్రీడల అధికారి కుంభం నర్సిరెడ్డి గారు, మాజీ ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ తాటికొండ కృష్ణారెడ్డి, ప్రస్తుత సూర్యాపేట జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ఎండి అజం బాబా, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలు నాయక్, రాజశేఖర్ రెడ్డి, సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన రహదారుల నిర్మాణం చేపట్టాలి:

### సిపిఐయం పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి

*హుజూర్‌నగర్ జనవరి 17 (ప్రజా జ్యోతి)*



పట్టణంలో ధ్వంసం అయిన సీసీ రహదారులను గుర్తించి నూతన సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని సిపిఐయం పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అ న్నారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని పలు కాలనీలలో మెయిన్ రహదారులలో రోడ్లో ఆగమై అస్తవ్యస్తంగా ఉందని ఈనెలలో జరిగే చివరి పాలకవర్గ సర్వసభ్య సమావేశంలో ప్రత్యేక ఎజెండాగా తీసుకొని ఈ రహదారుల నిర్మాణానికి సహకరించాలని కోరినట్లు తెలిపారు. కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రహదారుల నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, 14వ వార్డు కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మకొమ్మ యోన, రేపాకుల మురళి, తురక వీరయ్య, పాశం వెంకటనారాయణ, శీలం వెంకన్న, దుగ్గి వేణు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**–పాఠశాల ప్రిన్సిపల్ రెహానా**

*హుజూర్ నగర్ జనవరి 17 (ప్రజా జ్యోతి)*



హుజూర్ నగర్ బాలికల మైనారిటీ గురుకులంలో ఐదవ తరగతి చదువుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ రెహనా శుక్రవారం ఒక ప్రకటనతెలిపారు.తెలంగాణమైనార్టీరెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీఆధ్వర్యంలో తెలంగాణమైనార్టీ పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్ల కోసం 2025-26 విద్యా సంవత్సరానికిసంబంధించినఅడ్మిషన్ప్రక్రియజనవరి 18వతేదీనప్రారంభమవుతుందని తెలిపారు.ఆన్ లైన్ అప్లికేషన్ నమోదుకు ఫిబ్రవరి 28 చివరి తేదీ అని పేర్కొన్నారు.అర్హత గల విద్యార్థులు తమ దరఖాస్తులను వెబ్‌సైట్ www.tmreistelangana.cgg.gov.in.లో నమోదు చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు పాఠశాల సెల్ నెంబర్ 7995057973సంప్రదించాలని తెలిపారు.

## పరిశీలనకొచ్చిన 615 కొత్త రేషన్ కార్డులు

**మండల పరిషత్ అధికారి మేరీ స్వర్ణ కుమారి**

*నాంపల్లి, జనవరి,17 (ప్రజా జ్యోతి ):*



మండల కేంద్రంలోని 32 గ్రామ పంచాయతీలకు మండల వ్యాప్తంగా 2024 జనవరి 02 న నిర్వహించిన ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా మండలానికి మొత్తం 615 కొత్త రేషన్ కార్డులు పరిశీలనకు వచ్చినట్లు మండల పరిషత్ అధికారి మేరీ స్వర్ణకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ వారిగా కార్యదర్శులకు కొత్త రేషన్ కార్డుల జాబితాను అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ, వ్యవసాయేతర ,లేఔట్లు, వెంచర్ సర్వే తో పాటు కొత్త రేషన్ కార్డుల పరిశీలనపై సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సర్వే అనంతరం ఇట్టి కొత్త రేషన్ కార్డులు అర్హులైన లబ్ధిదారులకు గ్రామ సభలలో వెల్లడించడం జరుగుతుందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పకడ్బందీగా సర్వే నిర్వహిస్తున్నట్లు పలువురు కార్యదర్శులు వెల్లడించారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలుగా నీలం పద్మ వెంకట్ స్వామి

*భువనగిరి,జనవరి 17(ప్రజాజ్యోతి )*



మూడవసారి యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియామకం అయిన సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత విప్ బీర్ల ఐలయ్యను మరియు,బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనిత ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేసిన స్టేట్ మహిళాకాంగ్రెస్ ఇంచార్జ్ కోఆర్డినేటర్ నీలం పద్మ వెంకట్ స్వామిఈ సందర్భంగానూతనంగాఎన్నికైనఅధ్యక్షురాలు పద్మ మాట్లాడుతూ,మహిళా కాంగ్రెస్ మెంబర్షిప్ ని బట్టి పదవులు ఇవ్వడం జరుగు తుందని ఆమె అన్నారు. మెంబర్షిప్‌టార్గెట్ నుబట్టిరాష్ట్రఅధ్యక్షురాలు,1000జిల్లాఅధ్యక్షురాలు,500 స్టేట్ వైస్ ప్రెసిడెంట్లు,500 జనరల్ సెక్రెటరీలు,300 సెక్రెటరీలు 200,బ్లాకు మండల్ 100 సభ్యత్వాలు చేసిన వారికి మాత్రమే పదవులు ఇవ్వడం జరిగిందని,తెలిపారు మెంబర్షిప్స్ ఎవరైతే చేయించు కోలేదో వారికి పదవులు ఇవ్వడం కుదరదని ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలంబ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు తెలిపారని అన్నారు.అలాగే ప్రభుత్వం ప్రకటించిన 6గ్యారంటీ లను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాబోయే ఎన్నికల్లో మహిళా అభ్యర్థులను గెలిపించు కోవాలని అన్నారు.

# గ్రామానికి ఫ్రీజర్ బాక్స్ అందించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

**శిరీష ఫౌండేషన్‌కు అందజేసిన మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి**

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 17, (ప్రజాజ్యోతి ):*



సంస్థాన్ నారాయణపురం గ్రామ ప్రజల సేవ కోసం మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ సమకూర్చిన 60 వేల విలువైన ఫ్రీజర్ బాక్స్ ను మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి ఉచితంగా అందజేశారు. కర్నేప్రభాకర్ తల్లిదండ్రులు దివంగత కర్నే శివలీల జంగప్ప ల జ్ఞాపకార్థం ఈ ఫ్రీజర్ బాక్స్ ను గ్రామ ప్రజల కోసం అందజేసినట్లు శ్రీహరి తెలిపారు. శుక్రవారం సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీవద్దస్థానిక శిరీష ఫౌండేషన్ నిర్వాహకుడు చెక్క కిరణ్ కుమార్‌కు అందించారు. శిరీష ఫౌండేషన్ నిర్వాహకుడు చెక్క కిరణ్ ఫ్రీజర్ బాక్స్ ను గ్రామ ప్రజల సేవకు ఉపయోగిస్తారని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలకు ఈ ఫ్రీజర్ బాక్స్ ఎంతో ఉపయోగంగా ఉంటుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్ శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, బిఆర్ఎస్ నేతలు రాచకొండ రవి, శ్రీరాముల నరసింహ, పాశం కృష్ణ, గుండమల్ల సతీష్‌కుమార్, ఉప్పలశ్రీనివాస్, ఎడ్ల సత్తయ్య, రాసాల వెంకటేష్, చిలువేరు శంకర్, పేరే రమేష్, చిలువేరు వెంకులు,అబ్బనగోని వంశీ,బాకారం శ్రీను, చింతకింద ఉష, చిలువేరు శేఖర్, లింగస్వామి ,విలేకరులు సోమనబోయిన కృష్ణకుమార్ యాదవ్, సికిలమెట్ల ప్రభాకర్, చింతకింది సుధాకర్, శిరీష ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి గస్తీలో... ఆసక్తిగల యువత భాగస్వామ్యం కావాలి..!

**–దొంగతనాల నివారణకు కాలనీవాసులు బాధ్యతగా ఉండాలి**

**–డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు**

*మిర్యాలగూడ, జనవరి 17, ( ప్రజాజ్యోతి ):*



నేరాల కట్టడి కోసం రోజువారీగా పోలీసులు నిర్వహిస్తున్న రాత్రి గస్తీ లో ఆయా కాలనీలకు చెందిన బాధ్యతగల యువకులు ముందుకు వచ్చి భాగస్వామ్యం కావాలని మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు కోరారు. మిర్యాలగూడ పట్టణంలోని ముఖ్యంగా అత్యంత విలువైన ప్రాంతాలుగా గుర్తింపు కలిగిన రెడ్డి కాలనీ, చౌదరి కాలనీ, అన్నం పేట హనుమాన్ పేట,అశోక్ నగర్ తదితర ప్రాంతాలలో గతంలో దొంగతనాలు ఎక్కువగా జరిగాయని అన్నారు. పోలీసులు, ప్రత్యేక టీంలు ప్రతిరోజు నైట్ గస్తీ నిర్వహిస్తున్నప్పటికీ పండుగలు, పర్యటనలు, పెద్ద నాయకుల సమావేశాల సందర్భంగా బందోబస్తు కు సిబ్బంది అంతా తరలి వెళ్లాల్సి వస్తుండటంతో, ఇదే అదునుగా దొంగలు దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు. వీటిని కట్టడి చేసేందుకు ఆయా కాలనీవాసులు ప్రత్యేకంగా గుర్కాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. పిల్లను వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లే సందర్భంలో పోలీసులు తెలిపిన నిబంధనలను పాటించాలని కోరారు. దీంతోపాటు బాధ్యతగల యువకులు నైట్ పహారాకు ముందుకు వస్తే తమ సిబ్బందితోపాటు వారికి శిక్షణ ఇచ్చి నేరాలకట్టడిలో భాగస్వాములను చేస్తామన్నారు.ఆసక్తి కలిగిన యువకులు పోలీసులను సంప్రదించాలని కోరారు.

## గ్రామీణ క్రీడాకారులకు అండగా ఉంటాం

**నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి**

**సూరారంలో ముగిసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు**

**విజేత జట్లకు బహుమతులు అందజేసిన గుమ్ముల, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య**

*నల్లగొండ జనవరి 17 (ప్రజా జ్యోతి )*



ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడలను, క్రీడాకారులకు అండగా ఉండి ప్రోత్సహిస్తామని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య అన్నారు. నల్లగొండ మండలం చిన్నసూరారం గ్రామంలో కోమటిరెడ్డి ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కె.వి.ఆర్ కప్ కబడ్డీ టోర్నమెంట్ -2025 పోటీలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొని కబడ్డీ విజేత జట్లకు షీల్డ్ ,నగదు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కబడ్డీ పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు.కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు విజయవంతంగా నిర్వహించినందుకు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కె.వి.ఆర్ సతీష్‌ని ఈ సందర్భంగా అభినందించారు.విజేతగా నిలిచిన హాలియా జట్టుకు మొదటి బహుమతిగా షీల్డ్ ,రూ.25,000వేలనగదు బహుమతి,ద్వితీయ స్థానంలో నిలిచిన చిన్న సూరారం జట్టుకు షీల్డ్ ,రూ.12 వేల నగదు, తృతీయ స్థానంలో నిలిచిన జాజిరెడ్డిగూడెం కబడ్డీ జట్టుకు షీల్డ్ ,రూ. 7వేల నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంకు ధనలక్ష్మి, యువజన కాంగ్రెస్ నల్గొండ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, మండల అధ్యక్షుడు కె.వి.ఆర్ సతీష్, బెజవాడ సైదులు, నల్లగొండ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బొడ్డుపల్లి రాజేష్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు గోయల్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

**నిర్ధారణ పరీక్షలు చేయవద్దు,డిఎంహెచ్ఓ డా" కోటాచలం**

*కోదాడ టౌన్, జనవరి 17 (ప్రజా జ్యోతి )*

అనుమతులు లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తేచట్టపరమైన చర్యలు తప్పవు అని డిఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని తేజ పిల్లలహాస్పిటల్ ,స్వప్న స్కాన్ సెంటర్, ధరణి ప్రైవేట్ ఆస్పత్రులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోట చలం ఆకస్మిక తనిఖీ తనిఖీ చేసి ఆయన మాట్లాడారు. ప్రతి ఆసుపత్రిలో అర్హత పొందినటువంటి డాక్టర్స్ మాత్రమే విధులు నిర్వహించాలని, శిక్షణ పొందినటువంటి సిబ్బంది మాత్రమే సేవలు నిర్వహించాలని తగినటువంటి సర్టిఫికెట్స్ పొంది ఉన్నవారై ఉండాలని ప్రతి ఒక్క హాస్పిటల్లో బయో మెడికల్ వేస్టేజ్, పొల్యూషన్ బోర్డ్ సర్టిఫికెట్ , ఫైర్ ఎక్విప్మెంట్ ట్రీట్మెంట్ ధరల పట్టిక ఖచ్చితముగా ఉండి తీరాలని బెడ్స నిర్వహణ పరిమితి సక్రమంగా నిర్వహించాలని ల్యాబ్ ఫార్మసీ తనిఖీ నిర్వహించి సూచనలు ఇచ్చారు. ఆసుపత్రి అనుమతి పత్రాలను సకాలంలో రెన్యువల్ చేపించుకోవాలని లేనిచో శాఖపరమైన జరిమాణా 50,000/రు పైగా విధించబడును అని హెచ్చరించారు. ఆసుపత్రులలో చికిత్స డాక్టర్స్ ను ఆయా రోగుల గురించి అందిస్తున్న ట్రీట్మెంట్ గురించి అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న రోగులను పొందుతున్న వైద్య సదుపాయాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులలో మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్, సిబ్బంది ఏ ఒక్కరూ మారిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖా అనుమతి పొందాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో కే మనోహర రాణి తదితరులు పాల్గొన్నారు.



## సి సి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న తూముల భుజంగరావు

### గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం



**పెన్‌పహాడ్ జనవరి 17(ప్రజా జ్యోతి ):**

గ్రామాలను అభివృద్ధి పరుచుటకు రాష్ట్రప్రభుత్వం కృషిచేస్తుందని టిపిసిసి కార్యదర్శి మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు తెలిపారు.శుక్రవారంమండలపరిధిలోనినాగులపాటిఅన్నారం గ్రామంలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులు 10 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులనుఆయనప్రారంభించారు..రాష్ట్రఅభివృద్ధికొరకు కాంగ్రెస్‌ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. దీనిలో భాగంగా పల్లె గ్రామాల మౌలిక వసతుల రూపకల్పనకు ప్రభుత్వం కృషిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో.. మాజీ మార్కెట్ డైరెక్టర్ ముత్తినేని శ్రీనివాస్. పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొమ్మ కంటి కృష్ణయ్య. నాగయ్య. నకెరకంటి వెంకన్న. కలంచర్ల లింగయ్య. దేవుల పల్లిఅంజయ్య. మీసాల సైదులు.ముత్తినేనిమట్టయ్య. బంటు సైదులు. నెమ్మాని సందీప్. రామదండు సైదులు . బాదే శ్రీనివాస్ . ముదిగొండ వీరస్వామి. మున్నలింగయ్య. దోనేటి సైదమ్మ . దొంతగాని సోమయ్య. పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శ

### కొండయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించిన బి. ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహారెడ్డి



**పెన్‌పహాడ్ జనవరి 17(ప్రజా జ్యోతి ):**

మండల పరిధిలోని అనంతారం బి.ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్ల నాగార్జున తండ్రి కట్ల కొండయ్య ఇటీవలికాలంలో అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారంహుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒంటెద్దునర్సింహారెడ్డికట్ల కొండయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట మాజీ సర్పంచ్ లు బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. బిట్టు నాగేశ్వరరావు ఒంటెద్దు రాఘవ రెడ్డి. బి.ఆర్ ఎస్ జిల్లా నాయకుడు మామిడి అంజయ్య .దంతాల వెంకటేశ్వర్లు.దండెం పల్లి సత్య నారాయణ షేక్ మస్తాన్.పొంతటి మల్లారెడ్డి.చిటేపు నారాయణ రెడ్డి.తుమ్మకొమ్మ విజయ్.జనార్దన్ రెడ్డి.శ్రీకాంత్.గోవర్ధన్.వెంకటేష్.తదితరులు ఉన్నారు.

## డ్రోన్ సహాయంతో టిబి శాంపిల్స్ సేకరణ



**అడ్డగూడూర్ జనవరి 17 (ప్రజా జ్యోతి )**

అడ్డగూడూరు మండలం గట్టుసింగారం గ్రామంలో శుక్రవారం రోజు టీబీ లక్షణాలు వున్నావారినుండి శాంపిల్స్ తీసి రామన్నపేట ఏరియా ఆసుపత్రికి పంపి తర్వాత అక్కడి నుండి బీబీ నగర్ ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించినట్లు అడ్డగూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భరత్ కుమార్ తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ..ఈ డ్రోన్ వల్ల ప్రతి ఒక్క మారుమూల గ్రామాలకు వెళ్లి అక్కడున్నటువంటి టీ బి లక్షణాలు కలిగిన వారి నుంచి శాంపిల్స్ తీసి త్వరగా ఆస్పత్రులకు పంపించడం వల్ల వారి కి టీ బి లక్షణాలు ఉన్నట్లయితే పేదవారికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు తక్కువ సమయంలో టీబీ లక్షణాలున్న వారికి మెడిసిన్ అందించడం ఈ డ్రోన్ చాలా ఉపయోగపడుతుందని అన్నా రు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ శారదా. సూపర్వైజర్ సరోజన.ఎం ఎల్ హెచ్ పి మౌనిక. ఏఎన్ఎం విజయ. ఎయిమ్స్ సిబ్బంది. ఎస్ విద్యాసాగర్. నందాకిశోర్.డ్రోన్ పైలెట్స్.ఆశ కరకర్తలు దుర్గమ్మ.మదనమ్మ.ఎస్టిఎల్ఎస్ జానకి పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### – స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ చైర్మన్ ఎన్. కిషోర్ రెడ్డి

### శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ

**భూదాన్‌పోచంపల్లి, జనవరి 17 (ప్రజాజ్యోతి )**





స్వయం ఉపాధి అవకాశాలను శిక్షణ పొందిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలనిస్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ చైర్మన్ ఎన్. కిషోర్ రెడ్డి అన్నారు. మండలంలోని జలాల్ పూర్ గ్రామంలో రిమిని స్ట్రీట్ ఇండియా ఆపరేషన్స్ ప్రైవేటు లిమిటెడ్ సహకారంతో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ లో నిర్వహించిన బేసిక్ బ్యూటీషియన్ కోర్సు మరియు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ టైలరింగ్ శిక్షణపొందిన విద్యార్థులకు శుక్రవారం రోజున సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ఎన్. కిషోర్‌రెడ్డి,సంస్థడైరెక్టర్‌పిఎస్ఎస్ఆర్ లక్ష్మి, శిక్షణ అధికారి విహారి క్రిష్ణ, లలిత, విజయలక్ష్మి రిమిని స్ట్రీట్ ఇండియా ఆపరేషన్స్ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ నుండి సూర్య నారాయణ రాజు, నారాయణ మూర్తి, పద్మజ, రాజేశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేశా

### – చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

**చౌటుప్పల్ జనవరి 17 ( ప్రజా జ్యోతి )**



చౌటుప్పల్ మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు... మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమని తెలిపారు. 55కోట్ల మున్సిపల్ నిధులు, 45కోట్ల ఇతరులు నిధులతో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టామని చెప్పారు.ప్రధాన లింకు రోడ్ల నిర్మాణం నిర్మాణం కొంతమేర పూర్తయిందన్నారు. తంగడపల్లి రోడ్డు విస్తరణ మరియు నిర్మాణ పనులు పూర్తి చేశామని సెంటర్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాల్సి ఉందని పేర్కొన్నారు.బంగారుగడ్డ స్మశాన వాటిక నిర్మాణ పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నిలిచి పోయాని ఎమ్మెల్యే రాజగోపాల్ సహకారంతో పూర్తి చేస్తామన్నారు. మెట్రో రైలు ఏర్పాటు ఆవశ్యతను ఎమ్మెల్యే ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళామని చెప్పారు.రాబోయే రోజుల్లోచౌటుప్పల్ దిల్ సుక్ నగర్ తలపించే విధంగా కాబోతుందని తెలిపారు. కరోనా సమయంలో మున్సిపల్ సిబ్బంది తో కలిసి పని చేశామని గుర్తు చేశారు.ఐదు సంవత్సర కాలంలో సహకరించిన మున్సిపల్ పాలకవర్గానికి అధికారులకు సిబ్బందికి ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర్వి నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బాసటగా నిలుద్దాం

### కెసిఆర్ పాలనలను మళ్లీ తీసుకువద్దాం

### స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల వాటా తేల్చాలి

### బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు ఆందోజు శంకరాచారి పిలుపు

### కల్వకుంట్ల కవితను కలిసిన పలువురు బిఆర్ఎస్ నేతలు

**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 17, (ప్రజాజ్యోతి ):**



రాష్ట్రంలో మళ్లీ కేసిఆర్ పాలనను తీసుకురావడానికి బడుగు బలహీన వర్గాల కోసం పోరాడుతున్న టిఆర్ఎస్ నేత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మద్దతుగా నిలవాలని మునుగోడు నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకుడు ఆందోజి శంకరాచారి పిలుపు ఇచ్చారు. శుక్రవారం హైదరాబాదులోని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంటికి శంకరాచారి ఆధ్వర్యంలో పలువురు నేతలు కలిశారు. పూల బొకే ఇచ్చి శాలువాతో కవితను సన్మానించారు. ఈ సందర్భంగా శంకరాచారి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ తో ఇందిరాపార్క్ వద్ద కల్వకుంట్ల కవిత ధర్నా చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పోరాటాలకు నాయకత్వం వహించాలని కేసీఆర్ సంక్షేమ పాలనను తీసుకురావాలని ఆయన కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఎన్నికల్లో పోటీ చేసే వాటాను తేల్చకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకురాలు కత్తుల పద్మా యాదవ్, నేతలు పోకల ఎలిజబెత్, గుండు నాగేంద్రబాబు, ఊదరి కృష్ణ, వేముడాలరాణి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు





**గరిడేపల్లి,జనవరి 17(ప్రజా జ్యోతి ):**

రోడ్డు ప్రమాదంలో ఒక్కరికి గాయలైన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామానికి చెందిన మురళీదర్ కి సాయి శ్రీనివాస హోటల్ ముందు స్కూటీపై ఆగి ఉండగా లారీ ఢీకొట్టగా గాయాలయ్యాయి. అనంతరం 108 అంబులెన్స్‌లో హాస్పిటల్ కి తరలించారు. ఇదే ప్రధాన రహదారి నుండి మండల కేంద్రంలోకి ప్రధాన క్రాసింగ్ పాయింట్ కావటంతో రోడ్డు వెడల్పు రెండు వైపులా సమానంగా తీయకపోవటంతో లారీలు,స్కూల్ బస్సులు చాలా ఇబ్బందిగా టర్న్ కావడం వల్ల ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఈ సమస్యను తీర్చాలని వాహనదారులు కోరుతున్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు పనిచేయాలి

## ప్రజాజ్యోతి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవర్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 17(ప్రజాజ్యోతి ):**

సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రజాజ్యోతి పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.తదనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు.ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో నిష్పక్షపాత ధోరణితో వ్యవహరించాలని తెలియజేశారు.ప్రజాజ్యోతి తెలుగు దినపత్రిక ప్రజల సమస్యలు వెలికితీయడంలో ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ రమేష్ కుమార్,సూర్యాపేట జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దోసపాటి అజయ్ గౌడ్,కోదాడ రిపోర్టర్ నరేష్,మునగాల రిపోర్టర్ సతీష్,చిలుకూరు రిపోర్టర్ జనార్ధన్,ఇతర మీడియా రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా సర్వే నిర్వహించాలి

## సర్వేను ఆకస్మిక పరిశీలన చేసిన కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్

**మఠంపల్లి జనవరి 17ప్రజా జ్యోతి**

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేటట్లుగా బాధ్యతగా,పారదర్శకంగా సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నందు లాల్ పవార్,అధికారులను ఆదేశించారు.శుక్రవారం మఠంపల్లి మండలంలోని పెదవీడు,చౌటపల్లి గ్రామాలలో జరుగుతున్న సర్వేను ఆకస్మికంగా పరిశీలించారు.రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన ఆహార భద్రత కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,లబ్ధిదారుల ఎంపికకు జరుగుతున్న సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.దీనిలో భాగంగా పెదవీడు,చౌటపల్లి గ్రామాలలో రైతు భరోసా పథకంలో భాగంగా రైతులకు సంబంధించిన పట్టా భూములను,అసైన్డ్ స్థలాలను పరిశీలించారు.పెదవీడులోని 252,253,540 సర్వే నెంబర్లలో ఉన్న మైనింగ్ లీస్ ఏరియా అలాగే విశ్వంబరా సిమెంట్ భూములను కలెక్టర్ పరిశీలించారు.252,253 సర్వే నంబర్లో ఉన్న రైతులు వ్యవసాయం చేసుకుంటున్న భూములను అలాగే వ్యవసాయం చేయని భూములను కలెక్టర్ పరిశీలించారు.చౌటపల్లిలోని 875 సర్వే నెంబర్లు లావుణి పట్టా భూములను కలెక్టర్ పరిశీలించారు.సర్వే నెంబర్ 540 వ్యవసాయ,వ్యవసాయేతర భూములను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుల వివరాలను జాగ్రత్తగా పరిశీలించి అవసరమైన డేటాను సక్రమంగా



నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు.ఎటువంటి తప్పిదాలు జరగకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.సర్వేనెంబర్ 252,253,540 సర్వే నెంబర్లలో కొంత సాగు చేయని భూమిని గుర్తించినట్లుగా కలెక్టర్ పేర్కొన్నారు.సాగు చేయని భూములు కూడా రైతుబంధు పొందినట్లుగా క్షేత్ర పరిశీలనలో పరిశీలించడమైనదని సర్వే పూర్తి అయిన తదుపరి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు,తాసిల్దార్ మంగ, డిప్యూటీ ల్యాండ్ సర్వేయర్ వంశీ,ఏడిఏ రవికుమార్,ఏఈఓ రమ్య,మండల సర్వేయర్ సమీర్,అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

# విధి వంచిత కుటుంబానికి... ఊరి ప్రజల చేయూత...!

**మిర్యాలగూడ, జనవరి 17,(ప్రజాజ్యోతి ):**

బ్రతుకుతెరువు కోసం వలస వచ్చిన ఆ కుటుంబాన్ని విధి వెంటాడింది.... అకస్మాత్తుగా కుటుంబ పెద్ద చనిపోయాడు... కుమారులు ఇద్దరు క్యాన్సర్ బారిన పడి అకాల మరణం పొందారు... ఆ కుటుంబంలో వృద్ధురాలైన తల్లీ ... భర్త ను కోల్పోయిన అభాగ్యురాలైన భార్య మిగిలిపోయారు... మగదిక్కు లేక భారమైన ఆ కుటుంబానికి ఊరంతా అండగా నిలిచారు.. తలా కొంత పోగేసి 37,500 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సంఘటన మిర్యాలగూడ మండలంలోని మైనవారిగూడెంలో చోటు చేసుకుంది. సుమారు 50 సంవత్సరాల క్రితం ఆంధ్ర ప్రాంతం నుండి గట్టే బోయిన వెంకటయ్య కుటుంబం జీవనోపాధి కోసం మైనవారిగూడెం గ్రామంలో స్థిరపడ్డారు.అందరితో కలివిడిగా ఉండే ఆ కుటుంబంలో కుటుంబ పెద్ద వెంకటయ్య అకస్మాత్తుగా చనిపోయాడు.ఆయన కుమారులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ లు క్యాన్సర్ బారినపడి మృత్యువాత పడ్డారు. దీంతో వెంకటయ్య భార్య వృద్ధురాలైన లక్ష్మీదేవమ్మ, కోడలు నాగలక్ష్మి లు ప్రభుత్వం నుండి వచ్చే పెన్షన్ తో జీవనం సాగిస్తున్నారు. ఒక్కసారిగా వారి బ్రతుకులు తల క్రిందులు కావడంతో



చలించిపోయిన గ్రామస్తులు అడ్వకేట్ మల్లేపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో 37,500 వసూలు చేసి తల్లి లక్ష్మీదేవమ్మ 15 వేలు , కోడలు నాగలక్ష్మి కి 20,000 రూపాయలు అందజేశారు. గ్రామస్తులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మిత్ర బృందం మాట్లాడుతూ ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు అండగా నిలబడేందుకు సహృదయంతో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనం జానకి రాములు, మల్లేపల్లి భాస్కర్, మేడిశెట్టి శ్రీనివాస్, మున్నా సైదులు, మట్టపల్లి సైదులు, మల్లేపల్లి శోభన్ బాబు, మార్త సతీష్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కలిసిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర నేత ఆరూరి శ్రీశైలం

**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 17, (ప్రజాజ్యోతి ):**




కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఆరూరి శ్రీశైలం ప్రజాపతి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హైదరాబాదులోని క్యూ న్యూస్ ఆఫీసులో తీన్మార్ మల్లన్న కలిసి శాలువా కప్పి మొక్కను అందజేశారు. అరూర్ శ్రీశైలం ప్రజాపతి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తీన్మార్ మల్లన్నని కొనియాడారు. ప్రజల కోసం తీన్మార్ మల్లన్న పనిచేస్తున్నారని తెలిపారు. శ్రీశైలం వెంట యువజన కాంగ్రెస్ నాయకుడు గోపగాని సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జానకిరామ్

**పాలకవీడు, జనవరి 17(ప్రజా జ్యోతి ):**



సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాలకీడు మండలం మూసిఒడ్డు సింగారం గ్రామానికి చెందిన జానకి రాములు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు .నూతనంగా నియమితులైయినా జానకిరామ్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషిచేస్తానని,ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సొసైటీ బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు.సహ చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి



**తిరుమలగిరి(సాగర్), జనవరి 17, (ప్రజాజ్యోతి ):**

తిరుమలగిరి(సాగర్) మండలం, బోయగూడెం గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ నెమలి కృష్ణారెడ్డి తండ్రి నెమలి భీమ్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో శుక్రవారం నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు ఎంసీ కోటిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం నెమలి భీమ్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు యాదవ్, గ్రామ రైతుబంధు సమితి అధ్యక్షుడు కున్ రెడ్డి లింగారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మాలే సత్యం రెడ్డి, మల్లారెడ్డి, శివశంకర్ యాదవ్, ఆవుల శ్రీనివాస్ యాదవ్, యన్.సైదిరెడ్డి, బోయా వెంకట్ రెడ్డి, నెమలి వెంకట్ రెడ్డి, ఇసుక మల్లయ్య, పొదిల మల్లయ్య యాదవ్, జలెందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం సహకారంతో పెద్దగూడెంకు బస్సు సేవలు



**భూదాన్‌పోచంపల్లి, జనవరి 17 (ప్రజాజ్యోతి )**

మండలంలోని పెద్దగూడెం గ్రామం నుండి హైదరాబాద్ కు బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం స్థానిక నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఎమ్మెల్యే సహకారంతో పెద్దగూడెం నుండి కోఠి ఉమెన్స్ కాలేజీ వరకు బస్సు సేవలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామానికి బస్సు రావడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ తోరణాలతో ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫకీరు నర్సిరెడ్డి మాజీ సర్పంచ్ మన్నే పద్మారెడ్డి పలువురు పాల్గొన్నారు.

# గుంటి పిచ్చయ్యకు ఎన్టీఆర్ స్మారక జాతీయ పురస్కారం

**మఠంపల్లి జనవరి 17ప్రజా జ్యోతి**

హైదరాబాద్ కేంద్రంలోని త్యాగరాయ గానసభ మెయిన్ హాల్ నందు అర్చనా కల్చరల్ అసోసియేషన్ నటులు ఎన్టీ రామారావు స్మృతిలో అర్చన వెంకటేశ్వరరావు నిర్వాహణలో కనులు మాటలాడునని ఘంటసాల వెంకటేశ్వరరావు విభావరి సంగీత కార్యక్రమంలో మఠంపల్లి మండల కేంద్రమునకు చెందిన డాక్టర్ గుంటి పిచ్చయ్య వివిధ ప్రదర్శనలకు కళారంగ విశిష్ట సేవలకు గుర్తుగా రంగస్థల ధీర ఎన్టీఆర్ స్మారక పురస్కారాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజిఎం యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ వి.సతీష్ సభాధ్యక్షులు శ్రీ కె.ప్రకాష్ రావు రీజనల్ మేనేజర్ యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆత్మీయ అతిధి ఎన్.రవి కుమార్,జ్యోతి హర్షిత,చింతపాటి మూర్తి, పిఎస్.శేఖర్,డాక్టర్ పెట్లు కొండల రావు తదితరులు పాల్గొన్నారు.ఎన్టీఆర్ స్మారక రంగస్థల ధీర అవార్డు రావడం పట్ల నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు,జిల్లా అధ్యక్షులు పుల్లయ్య,రంగస్థల కళాకారుల అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ, తదితరులు అభిమానులు పిచ్చయ్యకు అభినందనలు తెలిపారు.గుంటి పిచ్చయ్య మాట్లాడుతూ ప్రముఖ స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు వర్ధంతి వారోత్సవాల్లో నేను ఈ బహుమతి పొందడం అభినందనీయమని తెలియజేశారు.



# వాహనదారులు నిబంధనలు పాటించాలి

–హుజూర్ నగర్ ఎస్ఐ ముత్తయ్య



**హుజూర్ నగర్, జనవరి 17 (ప్రజా జ్యోతి ):**

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హుజూర్ నగర్ ఎస్ఐ ముత్తయ్య అన్నారు. శుక్రవారం పట్టణం లోని ఇందిరా సెంటర్లో ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రత మాసోత్స వాల్లో భాగంగా అవగాహన కల్పించారు. వాహనదారులు విధిగా నిబంధ నలు పాటించాలని లేనిచో జరిమానాలు విధిస్తామన్నారు. వాహనదారులు ప్రయాణంలో హెల్మెట్ ధరించడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ చ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాలయ వృద్ధికి దాతలు ముందుకు రావాలి



**నార్కట్ పల్లి జనవరి 17 (ప్రజా జ్యోతి:**

శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానం అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఆలయ వృద్ధి కమిటీ చైర్మన్ దోసపాటి ప్రసాద్ అన్నారు. మన ఊరు మన గుడి "కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దేవాలయ వృద్ధికి ముందుకు వచ్చిన దాతలతో కలిసి ప్రత్యేక పూజలు జరిపించారు. స్థానిక సన్ షైన్ అవెన్యూ కాలనీ అధ్యక్షుడు కొప్పు రాము స్వరూప దంపతులు కీ" శే" కొప్పు నరసింహ ఉత్తరమ్మల జ్ఞాపకార్థంగా కుమారుడు రూ" 12,500 విలువ చేసే అభిషేకం పాత్రను ఆలయ అభివృద్ధి కమిటీకి అందజేశారు. వారిని దేవస్థానం ఆలయ చైర్మన్ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కారంపూడి వెంకటాచార్యులు, ఆలయ డైరెక్టర్ అయిత రాజు రమేష్, దోసపాటి విష్ణుమూర్తి, పసునూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**చిట్యాల జనవరి 17 ప్రజా జ్యోతి**

చిట్యాల మండలం వెలిమినెడు గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని బొంగోని చెరువు గ్రామానికి చెందిన యంపల్ల వెంకట్ రెడ్డి (54) గుండ్రాంపల్లి గ్రామ శివారులో గల దొడ్ల డైరీ ఫ్యాక్టరీలో పని చేస్తున్నట్లు సమాచారం. శుక్రవారము ట్రాక్టర్ ను నడుపుతూ చిట్యాల వైపు వెళ్తుండగా వెలిమినెడు గ్రామ శివారులో ఖమ్మం డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు (టిజీ 04 జెడ్ 0036) వెనుక నుండి ఢీ కొట్టడంతో ట్రాక్టర్ పై వెళ్తున్న వెంకట్ రెడ్డి తలకి తీవ్ర గాయలవ్వడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని కుమారుడు అనిల్ రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ధర్మ తెలిపారు.

# సంక్షేమ ఫలాలు అసలైన లబ్ధిదారులకు చేర్చేందుకు 'మన ఊరు - మన ఎమ్మెల్యే'

–ప్రతి ఊరిలో ప్రత్యేకంగా అభివృద్ధి కమిటీల ఏర్పాటు

–ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మాడుగుల పల్లి మండలంలో విస్తృత పర్యటన

**మిర్యాలగూడ, జనవరి 17, (ప్రజాజ్యోతి ):**





ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అసలైన లబ్ధిదారులకు నిరుపేదలకు అందించాలనే లక్ష్యంతోనే 'మన ఊరు – మన ఎమ్మెల్యే 'కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. శుక్రవారం మాడుగుల పల్లి మండలంలో పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. పాములపాడు, పోరెడ్డిగూడెం, చిరుమర్తి, ఆగామోత్కూర్, గుర్రప్పగూడెం, భీమనపల్లి, కాల్వలపాలెం, బొమ్మకల్, సీత్యా తండా, తోపుచర్ల, ఇస్క బాయి గూడెం, గండ్రవాని గూడెం, కుక్కడం గ్రామాల్లో పర్యటించి గ్రామసభలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో గతంలో అనేక కారణాలతో పక్కదారి పట్టాయని, అలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. నిజమైన లబ్ధిదారుల ఎంపికలో నాయకుల ఒత్తిళ్లు లేకుండా ప్రతి గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీలలో రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ నాయకులు, చదువుకున్న యువత, గ్రామ సమస్యలు అభివృద్ధి పై అవగాహన ఉన్న కార్యకర్తలు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ తో కలిపి కమిటీ వేయడం జరుగుతుందన్నారు. ఈ కమిటీ సభ్యులు సంక్షేమ పథకాలను పార్టీలు, కుల, మతాలకతీతంగా అసలైన లబ్ధిదారులకు అందించేలా కృషి చేయాల న్నారు. వాటితో పాటు గ్రామాలలో ఉన్న సమస్యలు, అభివృద్ధికి కావలసిన పనులను గుర్తించాలన్నారు. వాటిని ప్రాధాన్యత క్రమంలో వెంటనే పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానన్నారు. ఈ కమిటీలు ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు, ఐకమత్యం తీసుకు వచ్చేందుకు కృషి చేయాలన్నారు. కమిటీ సభ్యులు సక్రమంగా పనిచేయక పోతే కమిటీలో నుంచి తొలగించడం జరుగుతుందన్నారు. జనవరి 26 నుండి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని, చేతల ప్రభుత్వమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపిస్తున్నాడన్నారు. అనంతరం ఆయా గ్రామాలలోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. తన పదవీకాలంలో నియోజక వర్గం లో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించేందుకు, గ్రామాల సర్వతోముతోముఖాభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తానన్నారు. రానున్న మహాశివరాత్రి నుండి ఈశ్వర బంధం ప్రారంభమవుతుందని అన్నారు. తహసిల్దార్ సురేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సామేల్



**అడ్డగూడూర్ జనవరి 17 (ప్రజా జ్యోతి )**

అడ్డగూడూర్ మండలం మంగమ్మగూడెం గ్రామానికి చెందిన క్రీ శే సుంకరి సూరయ్య, శ్యాంసుందర్, శ్రావణ్ కుమార్ ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దశలవారీగా మరణించిన వార్త తెలియగానే తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్ కుటుంబాన్ని పరామర్శించారు. చిన్న కుమారుడు సుంకరి రామకృష్ణ, కోడలు మంజుల, దినేష్ సభ్యులకు ఆర్థిక సాహాయం చేశారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి టి పి సి సి రాష్ట్ర నాయకుడు బాలెంల సైదులు, మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, సుంకరి జనార్ధన్, గోలి రాంరెడ్డి, డప్పు పరుషరాములు, బాలెంల జీవన్, సోమన్న, వెంకన్న, డప్పు వెంకన్న, బిక్షం, రాజు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# సాగుకు యోగ్యం కానీ భూముల సర్వేను పరిశీలించిన ఆర్డీవో

**మునగాల జనవరి 17 ప్రజా జ్యోతి ):**



మునగాల మండలంలోని కొక్కిరేణి, తాడువాయి, కలుకోవా, రేపాల రెవిన్యూ గ్రామాల పరిధిలో రైతు భరోసా పథకంలో భాగంగా సాగుకు యోగ్యం కాని భూముల సర్వేను, వెంకటరాంపురం గ్రామంలోని ఇటుక బట్టీలను కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ పరిశీలించారు. అదేవిధంగా తాడువాయి గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు డి ఎల్లయ్య పరిశీలించారు. అనంతరం వీరు మాట్లాడుతూ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల రెవెన్యూ అధికారి వలి గొండ ఆంజనేయులు, మండల వ్యవసాయ అధికారి బుంగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ శాఖ సిబ్బంది, ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.



# మానసిక శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదపడతాయి....!

–ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

–క్రికెట్ విజేతలకు బహుమతుల అందజేత

**మిర్యాలగూడ, జనవరి 17, (ప్రజాజ్యోతి ):**

మానసిక శారీరక వికాసానికి ఐకమత్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేశారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా ఎన్ వి ఆర్ నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. శుక్రవారం నాటి ఫైనల్ లో సీబీకే , ఎన్వీఆర్ జట్లు తలపడగా, సీబీకే జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ అర్ మాట్లాడుతూ సెల్ఫోన్లకు అంకితమైన యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని కోరారు. క్రీడలు స్నేహభావాన్ని ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. సేవా దృక్పథంతో దాతలు క్రీడా పోటీలు ఏర్పాటు చేయాలని



కోరారు. క్రీడా పోటీలలో తన తండ్రి వెంకటరెడ్డి జ్ఞాపకార్థం గుమ్మిత నవీన్ రెడ్డి సొంత ఖర్చుతో మేన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్, బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ బౌలర్, బెస్ట్ ఫీల్డర్లకు, క్రీడాకారులకు 2000 చొప్పున నగదు ప్రోత్సాహం అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ వి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నూకల వేణుగోపాల్ రెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ చిలుకూరి బాలకృష్ణ, కౌన్సిలర్లు రవి నాయక్, ఎం.డి. జానీ పాషా, ముదిరెడ్డి నర్సిరెడ్డి, హెడ్మాస్టర్ ధీరావత్ ధర్మానాయక్, రమేష్ నాయక్, ఆంగోత్ చక్రి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్, ఆడోత్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.